# పనిచేసే వారినే ఎమ్మెల్యేగా గెలిపించాలి



నేరేడుచర్ల : 10వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మఠంపల్లి : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి తల్లి సత్యవతి

**● నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

మఠంపల్లి, నవంబర్ 13 : ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న సైదన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాతృమూర్తి సత్యవతి కోరారు. సోమవారం ఆమె మండలంలోని గుండ్లపల్లి, రఘునాథపాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సమక్షంలో రఘునాథపాలెం గ్రామానికి చెందిన 6వ వార్డు మెంబర్ సన్నిగండ్ల సైదులు, పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మసీద్ కమిటీ అధ్యక్షుడు పఠాన్ హాఫీజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరెడుచర్ల : అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తున్నదని ఎమ్మెల్యే సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 6,10వ వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో సైదిరెడ్డిని గెలిపించిన నాలుగేండ్లలో రూ.4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారన్నారు. నిరంతరం ప్రజల మధ్యే ఉండే నాయకుడిని గెలిపించుకోవాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంథాలయ చైర్మన్ మార్కం డేయ,కౌన్సిలర్ సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, నాయకులు రమేశ్‌బాబు, ఆదిరెడ్డి, వినాయకరావు, నారాయణ, మల్లయ్య, పుష్ప, సైదులు, జానీ, వెంకట్‌రెడ్డి, శ్రీను, నగేశ్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : ప్రజలకు పని చేసే వారినే ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ మ్యానిఫెస్టోకు సంబంధించిన డోర్ పోస్టర్‌ను చూపుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే సైదిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ఘంటా సుధాకర్‌రెడ్డి, నాయకుడు మేకల శోభన్‌బాబు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనంతు మహేశ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని 13వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్, మహిళా పట్టణాధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మ, పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.



గరిడపల్లి : గడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పాలకవీడు : బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

**● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

పాలకవీడు, నవంబర్ 13 : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని శూన్యపహాడ్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 30కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీల చేరిన వారిలో సైదానాయక్, లచ్చి, గాంధీ, మగ్తీయ, జగన్‌కిషన్, నాగు నాగేందర్, రమేశ్, బాలకృష్ణ, ప్రసాద్, లక్ష్మణ్, నవీన్ ఉన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు రమావత్ అశోక్‌నాయక్, నరీనాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

**తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష**

హుజూర్‌నగర్ : తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మఠంపల్లి యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య భజన్ నాయక్, మాజీ వార్డు మెంబర్ సనిగడ్ల సైదులుతో పాటు పలువురు నాయకులు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సల్వాది సుబ్బారావు, కంచు వెంకటనారాయణ, నర్సింహారావు, కోటేశ్వర్‌రావు, చందోలు నాగేశ్వర్‌రావు, పుట్ట రంగయ్య ఉన్నారు.

**శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు**

మేళ్లచెర్వు, నవంబర్ 13 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున స్వయంభువుడికి పంచామృతాభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామివారిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ పూలతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కర్నాటి వీరారెడ్డి కుమారుడు శ్యాంసుందర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.



శివుడికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

కార్యక్రమంలో ఈఓ గుజ్జుల కొండారెడ్డి, రెనోవేషన్ కమిటీ చైర్మన్ వర్రా వెంకట్‌రెడ్డి, సిబ్బందితో పాటు భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

కోదాడ రూరల్, నవంబర్ 13 : అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు ఆదివారం పట్టున్నారు. పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో దొడ్డి నాగరాజు ఆటోలో రెండు కాటన్ల మద్యం (96 సీసాలు)ను బెల్టు షాపులకు తరలిస్తుండగా ఎక్సైజ్ ఎస్ఐలు సైదులు, సత్యనారాయణ పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం అక్రమ రవాణకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీలో సిబ్బంది నాగయ్య, శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.


## FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **SAIDIREDDY SHANAMPUDI**
**H.No:2-53, Main Road, Gundlapally (Vill), Mattampally (Mdl)..Suryapet Dist-508204**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **89-HUZURNAGAR ASSEMBLY CONSTITUENCY**

I **SAIDIREDDY SHANAMPUDI** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Pending Criminal Cases | | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Court | Case No. and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed |
| 1. | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:32/2020 Nereducharla PS CC no. 671/2022 Pending | U/s. 186 & 427 IPC & Sec 3 PDPP Act. Obstruction & Mis-chief causing damage to public property | NA | NA |
| 2. | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:270/2019 Garidepally PS CC no. 664/2022 Pending | U/s. 353 & 504 IPC Deterning public servant & Insult | NA | NA |
| 3 | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:237/2019 Huzurnagar PS CC no. 645/2022 Pending | U/s. 341 & 188 IPC & Sec.30 of Police Act. Disobedience & Wrongful restraint | NA | NA |
| 4 | Judicial First Class Megistrate Huzurnagar | FIR No:216/2018 Garidepally PS CC no. 53/2019 Pending | U/s. 188 IPC & Sec.30 of Police Act. Disobedience | NA | NA |
| 5 | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:200/2018 Nereducharla PS CC no. 669/2022 Pending | U/s. 188 IPC Disobedience | NA | NA |

In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in place of name of constituency.